


# ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

జూన్ 2013

సంపుటి : 19 222 సంచిక : 6




## ఉందిలే! మంచికాలం! ముందు ముందునా!?

### – సమాధానపడాలా? సర్దుకుని పోవాలా? –

ఆ పాద శిరః పర్యంతమూ, వేద ఘోషలతో, నాద సంకీర్తనలతో పౌరులు పులకరించి, పుడమిని పులకింపజేసిన దివ్యభారత దేశజనుల దైన్యావస్థనూ, నైరాశ్యమునూ చూస్తుంటే– ఈ కష్ట క్లిష్ట నికృష్ట కాలం తీరే సమయం వస్తున్నదా? సర్దుకుని పోయే పరిస్థితే నిత్య కృత్యమవుతుందాననే సంశయం కలుగుతున్నది.

మళ్లీ జగద్గురువు శంకరుడు పుడతాడా?

తిరిగి ఓ వివేకానందుడు దేశ గడపలో కాలుపెడతాడా?

వలసబోయిన గౌతమబుద్ధుడు వెనుతిరిగి వస్తాడా?

వాకిట ముంగిట మార్గ నిరోధకంగా వున్న రాళ్లు రప్పలు తొలగిపోతాయా?

కసుగాయాలు వంటి ముల్లులు తొలగేదెప్పుడు?

నల్ల జిల్లేళ్లు, నాగబొమ్మ ముళ్లాకులను తొలగి నందన వనాలను నాటాలనే తలంపు తటస్థిస్తుందా?

సిరులు, విరుల్లా వరి, పప్పుదినుసులను పండించే పంట పొలాలుంటాయా?

గాలీ, నీరు, వెల్తురులను నిరోధిస్తూ, ఆకాశ హర్మ్యాలను కూడా దూసుకునే పోయే అంతస్తుల భవనాలు అవసరమా?

నీటి కుంటలూ, మురుక్కాలువలటంచుల్లో జనులు మునుగని కాలం వస్తుందా? ఈ ప్రజాస్వామ్య 65 ఏండ్ల కాలంలో ఒక్క నాయకుడొక్కనాడైనా పట్టించుకొన్న వైనం లేని దేశగతి ఏఁవిటి? ఏ దిశకు పోతున్నాం?

దళిత సంక్షేమ నాయకుల మనేది బూటకం కాదా?

వ్యవసాయ, ఫలసాయకపు దేశమన్నది బూటకం కాదా?

అగ్రజాతులనే అభాండాలతో వారినడుములు విరుస్తున్న విధానం సమంజసమా?

పారిశ్రామికాభివృద్ధి అనే నినాదంతో పాడి పంటల దేశాన్ని తుంగలోకి త్రొక్కిన ఇనుప గజ్జెపాద నర్తనం ఎవరిది? ఏఁవి విపరీతమిది?

మానవత్వాన్ని మరుగున పడవేసాం!

**మంచితనాన్ని కనిపించకుండా పాతిపెట్టాం!**

**–మనకు మనమే భస్మాసురలం. మనకీ విద్య నేర్పిన వాళ్లు మనదేశాన్ని వీడి పోయినా, వారి భావాలు మనల్నుండీ వీడిపోలేదు. పడగలు విప్పిన త్రాచుపాముల్లా ఆడుతు, విషం గ్రక్కిస్తున్నాయ్. ఈ విషం విరుగడకు ఏ కృష్ణుడో పుట్టాలి. వాటి పడగల్నుంచీ, తోకల వరకూ కరాళ నృత్యం చేయాలి; గరళం కక్కించాలి ఆ పాద మస్తకమూ రక్త సింధూరం స్రవింప చేయాలి.**

అది జరుగుతుందా? – జరుగుతుంది! ఎప్పుడు? – అదే తెలియదు! తెలియదంటూ నోరుమూసుకుంటారా? మార్గదర్శనం లేదా? ఉంది! ఉంది! ఎలా?

ఇప్పుడున్న పాలక, ప్రతిపక్ష నాయకులందరూ గద్దె దిగిపోవాలి. భావితరాల వారిని (విద్యార్థులను) ఉద్యమాల్లో ముందుంచి, చంపించే తుష్కర నేతలను ఉరితీయాలి! దానితో **చావు ఒకరిది! పదవి ఒకరిది!– అనే దౌష్ట్య సిద్ధాంతం సమసిపోతుంది. అప్పుడే సాంస్కృతిక వైభవం, సాంప్రదాయ ప్రగతీ. మహాప్రవక్తల బోధలు, మానవీయ విలువలు పాటి (లి)ంచిన దేశంగా వరలుతుంది. తొల్లి భారత వర్ష హర్షములను తొలకరింపజేస్తుంది.** వివేకానందుడు, ప్రభుపాదుడు నడిచిన పథాన్నే నడుస్తూ, భారతదేశంలోని జనపదాన్ని ధర్మపథాన నడిపించే ధర్మకర్తృత్వం వహించుకుంటే, ప్రజలు అవినీతి, అధర్మ, అశాంతి, అసూయ ద్వేష, రోష, శోష కుండాల్లో పడి దగ్ధమై పోతారు అంటూ భయపడుతున్నాను. మనకు జన్మనిచ్చి, విజ్ఞానమిచ్చి, అంతఃస్థితి పెరుగుదలకు ఊపిరిపోసిన దేశోన్నతికి మీ మీ తపఃశీలాన్ని ధార వోయండని ప్రార్థిస్తున్నాను.


మానవత్వమొకటే మన దేశానికి గల అలంకార మకుటం... రసార్ద్ర భావనోద్దీప్తయైన సుందర, సుమధుర, సమనసధర, దరహాస, రస గుళికలవంటి, నా మానస, మనోరంజిత అక్షఊసరాన్నే స్వరంగా చేసుకుని, ఇహపర పరాశక్తికి ప్రణతులర్పిస్తున్నాను తల్లీ! పేరాశ, నిరాశతో చంపడం చావడం మీసం దువ్వడం వంటి మ్లేచ్ఛ బుద్ధులను మసిమార్చే శక్తి నిచ్చి, నిబ్బరంగా నీ జనులను జీవించేటట్టు చేస్తేనే 2020 నాటికి ఎదుగుదల, పెరుగుదల, ఎదల నిలకడ, నిబ్బరం కలుగుతుంది. అప్పుడే మంచి కాలం వస్తుంది! అమృతం చిలికే రాత్రులు వస్తాయ్! అంత వరకూ జ్వలత్కాష్ఠ మిలాతలమూ త్రిశంకు స్వర్గమే ఈ ధాత్రిని పీడిస్తుంది. **ఉందిలే మంచి కాలం ముందు ముందునా అనే ఆశావాదులుగా సమస్యల పరిష్కారానికీ – ప్రతి పౌరుడూ నడుము కట్టాలి. శ్రీరామ రక్షతు.**



బుధజన విధేయుడు

*– గోటేటి శ్రీరామారావు*


Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
**www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com**
**YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-**



# ఆది శంకర భగవత్పాదులు ఆంధ్ర బ్రాహ్మణులు

**శా**స్త్రీయ మనస్తత్వం లేని ఏ జాతికి స్థిరత్వం లోపిస్తూనే ఉంటుంది. శాస్త్రత్వము ననుసరించి స్వకర్తవ్యము ఉంటుంది, సత్యముగా, ధర్మబుద్ధితో సుగుణ శీలత్వంతో అందరూ సుఖముగా ఉండాలని ఎవరైతే నిత్యారాధనలో తలుస్తారో వారు సనాతన ధర్మపరులు.

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః అని ముమ్మారు స్మరిస్తే త్రివిధ తాపములు శాంతిస్తాయి. వేదామృతం నుంచీ ప్రాదుర్భవించిన 'ఓం'కారార్థమిదే!

**క్షం నారాయణం పద్మభువం వశిష్టం**
**శక్తించ తత్పుత్ర పరాశరంచ!**
**వ్యాసం శుకం గౌడపదం మహాంతం**
**గోవింద యోగీంద్ర మథాస్య**
**పద్మ పాదంచ హస్త మల కంచ విష్యం!**
**తంత్రోటికం వార్తిక కారమన్యానే**
**అస్మద్గురూనే సంతత మానతోస్మి–**

– అంటూ గురు స్తోత్రం చేసి విషయానికి వద్దాం:

**భా**రతదేశం ధర్మాన్ని తప్ప, మతము అంటూ పేరిడి జనులు వేరిడే ప్రయత్నం చేయలేదు. సింధునది పరివాహిక ప్రదేశంగా ప్రవేశించిన ప్రాక్పశ్చిమ ఔత్తరాహులు 'సింధు నదీ పరివాహికాన్ని' హిందూ అనే పదంతో ప్రాచుర్యానికి తెచ్చారు. హిందు దేశంలో ఉన్నవారందరూ హిందువులన్నారు. ద్వాపర యుగంలో ఉన్న జగద్గురువు కృష్ణుడు 'భారతా!', 'భారతా!' అని పలుమార్లు ప్రార్థిణ్ణి సంబోధిస్తూ, భరతఖండం, భరతవర్షమూ, భారతదేశం అన్న అమృతోప పదాన్ని ఎవరూ ఏ చరిత్రకారుడూ పట్టించుకోలేదు. ప్రాక్పశ్చిమ, ఔత్తరాహులు సంబోధించిన (బ్రిటిష్‌వారు మినహా) హిందూ స్థానం అనీ అన్నదీ ఎవరూ పట్టించుకోలేదు. ఇంగ్లీషువాడన్న 'ఇం డియా' అన్న పేరు స్థిరనామం కావడంతో, సంస్కృతీ, నైసర్గికాలు మారిపోయాయి.

దేశీయమైన హిందూమతంపై ఇతర మతాల దాడులు ప్రారంభమయ్యాయి దీనికి తోడు అంతర్గత వైషమ్యాలు రేగాయ్. ఈ విపత్కర సమయంలో, పరిష్కారం తోచని క్లిష్టపరిస్థితుల్లో సనాతన ధర్మానికీ, హిందూ మతానికి సంజీవనిలా, నవ చైతన్యాన్ని, ఆధ్యాత్మిక చింతననూ, మనోస్థైర్యాన్నీ, నవ్యజీవనాన్నీ, నూతనోత్తేజాన్నీ కల్గించడానికి అపర ధన్వంతరిలా ఆది శంకర భగవత్పాదులు అవతరించారు.

కేరళ రాష్ట్రంలో కాలడి అనే గ్రామంలో శివ గురువు ఆర్యాంబ దంపతులకు క్రీ.పూ. 509 సం॥ము నందన నామ సం॥ము వైశాఖ శుద్ధ పంచమీ, భాను (ఆది) వారం పునర్వసూ నక్షత్రంలో జన్మించారు. గొప్ప గొప్ప మహాత్ములందరూ పునర్వసూ నక్షత్రంలో జన్మించినవారే! ఇది శంకర మఠాల చరిత్రల నుండీ ధ్రువీకరమైన తేదీ. నంబూద్రి బ్రాహ్మణ వంశంలో జన్మించినప్పటికినీ, ఈ శాఖా మూలాలు కోనసీమ (తూర్పుగోదావరి జిల్లా) నుంచీ కేరళ వలస వెళ్లినట్లు చారిత్రికాధారాలున్నాయ్. శాతవాహన వంశజుల తరువాత 'కాదంబులు ప్రసిద్ధి చెందిన రాజ వంశం. ఆ వంశంలో ప్రసిద్ధపాలకుడైన మయూరవర్మ కేరళను పరిపాలించాడు. ఆయన కోనసీమలోని కొన్ని బ్రాహ్మణ కుటుంబాలను కేరళ తీసుకొని వెళ్లాడు. అలా వెళ్ళిన కోనసీమ బ్రాహ్మణ కుటుంబాల వారే క్రమేణా నంబూద్రి బ్రాహ్మణులుగా పేరుపొందారు. మద్రాసు ప్రభుత్వం ప్రచురించిన తెలుగు గ్రంథం 5,7 సంపుటాల్లో ఈ ప్రస్తావనం ఉన్నది. శంకరుడు, వల్లభుడు, నింబార్కుడు, త్యాగరాజు వీరందరూ తమిళ, కేరళ ప్రాంతముల్లో పుట్టినప్పటికినీ తెలుగువారిగానే కీర్తి ప్రతిష్టలను ఆర్జించారు. శంకరుల తండ్రి శివగురువు చిన్నతనంలోనే మరణించగా, తల్లి ఆర్యాంబే ఆయన్ను పెంచింది. తొమ్మిదవ యేటనే ఆయన పరిపూర్ణ జ్ఞానవంతుడయ్యారు. ఉన్నత లక్ష్యాలతో నిండిన ఆయన తల్లి వద్ద అనుమతి తీసుకుని, ఆమె మరణించేలోగా తిరిగివస్తానని వాగ్దానం చేసి, గురు అన్వేషణలో నర్మదా తీరాన కల గోవింద భగవత్పాదులను సందర్శించాడు. ఆయన సన్యాస స్వీకారం చేయించారు. అప్పటికే ఆయన సర్వశాస్త్ర సంపన్నుడు. గురు ఆశీస్సులతో అద్వైత ప్రచారం చేస్తూ ధర్మసంస్థాపనా యాత్ర చేయమని ఆదేశించాడు. 32 సం॥ముల వయసులోనే ఆయన యావద్దేశ సంచారం చేసి, దేశ నలుమూలలా నాలుగు మఠాలను స్థాపించి, తన శిష్యులకు శేష బాధ్యత నప్పగించి, తల్లికిచ్చిన వాగ్దానం ప్రకారం చివరి నిముషాల్లో ఆమెను దర్శించి, ఆమె అంత్యక్రియలను స్వయంగా జరిపించడం చరిత్ర ఘనంగా చెప్పుకోదగిన విషయం. 32 సం॥ములకే తనువు చాలించిన ఆదిశంకర భగవత్పాదులు అన్యులెవరూ చేయనంత, చేయలేనంత బోధనలు చేయడమే కాకుండా, గ్రంథాలు, స్తుతి స్తోత్రాలు రచించి యావద్భారతమూ పర్యటించిన అపర శంకరులు. కోనసీమ ఆంధ్ర బ్రాహ్మణ వంశజుడు కావడం ఆంధ్రులు గర్వించదగిన విషయం. ●

SOUTHERN TRAVELS
happy holidaying...
SOUTHERN TRAVELS PVT.LTD.
(Recognised by Ministry of Tourism. Govt. of India) Since 1970
18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi - 05.
Tel. : 011-4353 2800 (100 Lines), 2875 3466
Fax : 011-2875 7308, 4250 2090
e-mail : info@southerntravels.in
Winners of National Award as "The Best Domestic Tour Operator"
2 Times in a row securing 1st Position in India from the Ministry of Tourisim, Govt. of India
Book online through www.southerntravels.com
Our Tour Packages, Hotels in India & Domestic / Flight Tickets
Chennai : 044-2538 5253 Mumbai : 022 - 2501 0027
Vijayawada : 0866 - 257 6624 Vizag : 0891 - 274 5565
Bangalore : 080 - 2226 2633, Hyderabad : 040 - 2331 8866

క్రొత్త ఢిల్లీలో ఆంధ్రా హోటల్ HOTEL SOUTHERN
ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ
HOTEL SOUTHERN
style. comfort. enjoy.
ఆధునిక ప్రయాణ సౌకర్యాలతో, ఉత్తర భారత యాత్రలు నిర్వహిస్తూ ప్రతి తెలుగింటా సుపరిచితమైన సదరన్ ట్రావెల్స్ వారి అనుబంధ సంస్థ "Hotel Southern, Karol Bagh, NewDelhi" లోని ప్రముఖ వ్యాపార కూడలిలో, అధునాతన సౌకర్యములతో నిర్మింపబడి, 100 రూములు, బిజినెస్ సెంటర్, విజయవాడ గాంధీ నగరంలో మా సదరన్ గ్రాండ్ హోటల్ ఉన్నది. అడయార్ ఆనందభవన్ రెస్టారెంట్లు గల హోటల్ సదరన్‌లో విడిది చేయగలరు.
Free Pick up from Nizamuddin / New Delhi Railway Staions and Domestic Airport

# కమనీయం మనుమరాలు కల్యాణం



వధూవరుల సుముహూర్తాన్ని దగ్గరుండి జరిపిస్తున్న విశ్వగురువు విశ్వంజీ

పెండ్లి నూరేండ్ల పంటయన్న చందమును కనుచున్నప్పుడు – నూరు పెండ్లిండ్లు జరుగుతున్న అందంగా ఉంటుందనడానికి విజయ నామ సం॥ర వైశాఖ శుద్ధ భాను వారం భానుడు ప్రభాత భేరీ కిరణాలకు వెండిపూత పూసిన తరుణం, అక్షయ ద్వితీయ – తృతీయా సంగముల శుభ వేళలందు పంచభాషా ప్రవీణుడు స్వర్గీయ గోటేటి విస్సంరాజు – నాగభూషణ మ్మల పౌత్రుడు – విద్యావిశారద, విద్యారత్న, ప్రజా వారధి ఆదిగాగల పరమహంస, పరివ్రాజకులచే బిరుదములంది, ప్రస్తుతం 'ప్రముఖాంధ్ర' సంపాదక సారథ్యం వహిస్తున్న గోటేటి శ్రీరామారావు, స్వర్గీయ సత్యవతుల జ్యేష్ఠకుమార్డు చి॥ గోటేటి వేంకటేశ్వరరావు మ॥ల॥స॥ వేంకట లలితల జ్యేష్ఠ పుత్రిక ల॥స॥ రాలైన 'దివ్య' అను కన్యకను ఈరోడ్డు వాస్తవ్యులు మాన్యశ్రీ సర్వేపల్లి శంకర సుబ్రహ్మణ్యం, మ॥ల॥స చిత్ర గార్ల కుమార్డు చి॥ దినేష్‌కిచ్చి కరగ్రహణం చేయించడం సర్వదా శుభశ్రేయమే నంటూ – అటూ ఇటు గల మూడు తరాల కుటుంబ పెద్దల నామములు స్మరణం చేయిస్తూన్నప్పుడు గోటేటి శ్రీరామారావు గారి కనులు చెమ్మగిలి, నెమ్మనము చక్కలిగిలి పెట్టినంతగా క్షీరకడలి కెరటము చెన్నుగా చెన్నయ్ వేదికపై దొరలినదన్నట్టుందంటాడో అకడ చేరిన పండితోత్తముడు, గోటేటి వంశము సామాన్యమా – కంచి పరమాచార్యను ప్రసన్నుని చేసుకున్న వంశం. వరిధనం గ్రామ కరణంగా, జమీందారుగా గోటేటి సుబ్బారాయుడు (విస్సంరాజు గారి తండ్రి, శ్రీ రామారావు గారి తాత, శ్రీ వేంకటేశ్వరరావు గారి ముత్తాత, వరిధనం ఊరి నాలుగు వీధుల కూడలిలో రామలింగేశ్వరాలయం నిర్మించి కాశీ నుంచి స్వయంగా తెచ్చిన శివలింగమును ప్రతిష్ఠింపచేసి, మాన్యాలను వ్రాసి యిచ్చిన మహనీయుడు, నేటికినీ ఆ శివాలయంలో దూపదీప నైవేద్యాలకు కొరత లేకుండా వనరులనిచ్చిన దాత, మహంధాత, అజునివంటి సిరి, శీల సంపన్నుడు. తన రెండవ కుమారుడు విస్సంరాజుకు వాసిగల కస్తూరీ సూర్యనారాయణమూర్తి గారి మూడవ కుమార్తె పాణిగ్రహణమునకు వెడుతూ, 200 రెండెడ్ల బండిల్లో, శూలం పట్టిన కోయదొర, బంధు దంపతులిరువుర్ని కూర్చోపెట్టి వివాహమునకు తరలి వెళ్ళిన సుబ్బారాయుడు, విస్సంరాజుల దౌహిత్రీ ల॥స॥ 'దివ్య' వివాహం దివ్యంగాక నేమగును.

రాయప్రోలు సుబ్బారావు గారు 'తృణకంకణము'న చెలువుగ సెలవిచ్చినట్లు– 'మధుమయ ఫణితానాం – మార్గదర్శీ మహర్షీ' – అంటూ రచనలను ప్రసంసించారు. వారి రచనల్లో విషయేంద్రభుక్తంగాని, భావాత్మకమైన స్నేహయోగం పరిమళిస్తుంది. అమలిన శృంగారం సంకేతంగా ఉంటుంది. శుచీ, రుచీ, వినయం, వివేకం, చదువు, సంధ్య, సంప్రదాయం, సదాచారంగల కుటుంబాన్నే ఇతివృత్తంగా గ్రహిస్తారు. సంసార, సమృత, సంప్రీతత్వం కనిపిస్తుంది. గోటేటి వారింటి మే 12వ తేదీ భానువార ఉదయం జరిగిన వివాహంలో అవే కన్పించాయ్. అవే ప్రస్ఫుటించాయ్. ఐదారు వందల బంధుమిత్ర జనములు సాక్షీభూతులై కనిపించారు.

విశ్వయోగి విశ్వంజీ మహారాజు, తమిళనాడు రాష్ట్ర గవర్నరు శ్రీమాన్ కొణిజేటి రోశయ్య, పుష్పగిరి శంకరాచార్య సంస్థానం వారి ప్రాతినిధ్యం వందలాది మహామహులూ, ప్రముఖాంధ్ర అభిమానులూ 11వ తేదీ సాయంత్రం ల॥సౌ॥ దివ్య, చి॥ దినేష్ రిసెప్షన్‌కూ 12వ తేదీ ఉదయం వివాహానికి రావడం వధూవరులతోబాటు, కన్యాదాతలైన గోటేటి వేంకటేశ్వరరావు, వేంకటలలిత దంపతులను ఆశీర్వదిస్తూ, విందు భోజనంతో చందన తాంబూలాలు అందుకోవడం – ఈ సందర్భముగా వివాహ సవివర చరిత్ర చిరు పుస్తకాన్ని చిరుమందహాసంతో అందుకోవడం ఇటీవల వివాహముల్లో జరుగని గొప్ప విశేషం. వివాహానికి వచ్చే రహదారులన్నీ వాహన వాహక జనసందోహంతో మార్గగమన బంధనమేర్పడిందని వడపళని విరుగంబాకం జనులు చెప్పుకోవడం విశేషం.

ఆకాశమే పందిరిగా నక్షత్రాలే వెల్తురుగా పుడమతల్లి వేదికగా, మంగళ తూర్వారవముల మంజుల నాదం అసంఖ్యాక అతిథుల రాకతో ఆనందం ఏరులై పారింది! గోటేటి వంశీయుల కోటి పుణ్యాల ఫలమన్నారు! ఆర్య సాంప్రదాయ ఔన్నత్వమన్నారు! క్షేత్ర పాలకులు పార్థసారథి కపాలేశ్వర స్వాముల కరుణ అన్నారు! రెండవ షిర్డీగా వెలయుచున్న సాయి అనుగ్రహమన్నారు! అనుక్షణమూ తండ్రి సాగరుని అలల స్పృశింపు నొందుతూ, అనుగ్రహించే అష్టలక్ష్మి ఆలయాంతరంగమున ప్రతిష్ఠితులైన లక్ష్మీనారాయణులే దిగివచ్చి, ల॥స॥ దివ్యనూ నారాయణ ప్రతిరూపుడైన చి॥ దినేష్‌లను దీవించవచ్చారంటూ, 'శ్రీలక్ష్మి నారాయణా సావధాన' అన్న వివాహ బ్రహ్మల వాగ్విశిష్టమన్నారు. ఏవరెలా తలంచిన భారద్వాజస గోత్రీయుడవైన గోటేటి వేంకటేశ్వరరావూనూ, నీవు ఆరుద్రా నక్షత్రకుడవీ, నీ అనుంగు సతీమణి ల॥సౌ॥ వేంకట లలితకు ఆ లలితా కామేశ్వరి ఆశీస్సులుండడంతో, శివపంచాయతనంలా దామోదరులంటి వారు అంటి అంటి, అడుగులో అడుగునంటి తోడ్పడడమే శుభకార్య సుజన ఘన సువిశేషం! గోటేటి సర్వేపల్లి లిరువురి వంశాభివృద్ధిరస్తు! ●

## చిట్టితల్లి నవ్వవే! చిన్నారి పాటవే! కన్నతల్లి చూడవే! కన్నీరు మానవే! - అనే రోజులు పోయాయి -

# దినదిన గండమవుతున్న పాపలను శతంజీవి అనగలమా?



*అమ్మ కడుపులోంచి ఈ భూమ్మీదకి రావడమే ఆడపిల్లకు తొలి విజయం. ఏటా ఐదు లక్షలమంది ఆడశిశువులు గర్భంలో ఉండగానే మరణిస్తున్నారు. హాయిగా ఉంటూ, మగపిల్లలతో సమానంగా చదువుకోవడమనేది వారికి మహద్భాగ్యమనాలి. ఎందుకంటే కొన్ని లక్షల మంది అమ్మాయిలు పాఠశాల గుమ్మాన్ని చూడలేని దుస్థితి నేటి స్థితి. ఊహ తెలియని వయసులో, పెళ్లిళ్ల ప్రసవ సమయాల్లో మరణాల పాలవుతున్నారు! మనదేశంలో ఉన్నట్లు వేరే దేశంలో ఆడ శిశువుల మరణాలు లేవు. ఈ పరిస్థితుల్ని తలుచుకుని విచారపడటం కన్నా పరిష్కార మార్గాలు ఆలోచించడమే సరైన పంథా*

చెత్తకుప్ప దగ్గర ఏడాది బాలిక!
ఆడపిల్ల పుట్టిందని తల్లీబిడ్డల్ని నరికేసిన కసాయి..
అయిదేళ్ల బాలికపై అత్యాచారం.. రైల్లోంచి తోసే ఘోర హత్య
ప్రేమించలేదని పదో తరగతి బాలికపై యాసిడ్‌పోసి, కత్తితో దాడి!
విద్యార్థినిని వేదించిన ఉపాధ్యాయుడు!
వావి వరుసలు చూడని బంధుజనం!

పత్రికల్లో విరివిగా కనిపిస్తోన్న శీర్షికలు. ఓ పక్క పుట్టనివ్వకుండా చంపేసే

# దేశమాత కన్నీటిబొట్టు దేశానికి అరిష్టం

నరరూప రాక్షసులు, మరోవైపు పొరపాటున పుడితే చంపేస్తున్న కర్కోటకులు. స్త్రీని కన్నతల్లిగా, దేవతగా పూజించే మన దేశం కామ పిశాచికి ఆలవాలమైంది. దేశరాజధానిలో యువతిపై సామూహిక అత్యాచార ఘటన జరిగి కొద్ది నెలలయినా, అలాంటి సంఘటలు ఆ తర్వాత వరుసగా జరుగుతూనే ఉన్నాయి. 'మగాళ్లను ఉరితీయండి... దారుణకృత్యాలు ఆపండి' అంటూ దేశమంతా ఒక్కటై నినదిస్తూ, దేశమంతా ఘోషించినా ఆగలేదంటే ఏమనాలి? యావత్ స్త్రీ జాతి మీద, సమాజం మీద జరిగిన దారుణమని దేశ ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. చట్టాలకు పదును పెట్టడానికి ప్రభుత్వం ఎట్టకేలకు నడుం బిగించింది. మన దేశంలో మహిళలపట్ల విచక్షణ పోవాలి.. అంటూ కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ ఆవేదనను వ్యక్తం చేశారు.



### కొరగాని విధానాలు!

**బా**లికా దినోత్సవం రోజున కేంద్ర ప్రభుత్వ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏం చేస్తుందని సామాన్య పౌరులు ప్రశ్నించడం సహజం. భావిభారత పౌరులను కని, పెంచే స్త్రీ జాతికి గొప్ప బహుమతి సిద్ధం చేసే ఉంటుందని ఆశ పడటమూ కద్దు. ప్రపంచంలో దాదాపు అయిదోవంతు చిన్నారులు మన దేశంలోనే ఉన్నారు. వారిలో సగం సంఖ్య ఉండాల్సిన బాలికలు మూడింట ఒకవంతే ఉన్నారు. పురిట్లోనే చంపడంతో మొదలెట్టి ఎన్నెన్ని అకృత్యాలకు ఆడపిల్ల బలియవుతున్నదో. బడికెళ్లిన పాప ఇంటికి క్షేమంగా వస్తుందన్న నమ్మకం లేదు. బడిలో, బస్సులో, రైలులో, తరగతి గదిలో ఆఖరికి మరుగుదొడ్డిలో ఎక్కడైనా ఏక్షణమైనా అత్యాచారం పాలవుతున్నది. కళాశాల, వసతిగృహం, చివరికి ఇంట్లోను ఆమెను మనిషిగా చూసే కళ్లు కరువైపోతున్నాయి. వినిమయ సంస్కృతి ఎంతలా జీర్ణించుకుపోయిందంటే సృష్టిలోని ప్రతి వస్తువూ తన వినియోగానికే అన్నంత క్రూరత్వానికి ఆడశిశువు స్త్రీ, కాముకంగా వినిమయ వస్తువైపోయింది.

### ఆడ బిడ్డపుట్టిందని.. కన్న తండ్రి విష ప్రయోగం! - చావుబతుకుల్లో పసికందు!!

**ఆ**డబిడ్డ పుట్టిందన్న కక్షతో కన్నబిడ్డపైనే ఓ కసాయి తండ్రి విష ప్రయోగ పాల్జేసాడు. దీనివల్ల రెండు నెలల పసికందు చావు బతుకులలో ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతోంది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలిలా వున్నాయి: పిటిఎం మండలం పెద్దబొంకుపల్లెకు చెందిన ఆంజినేయరెడ్డి, నాగమణి దంపతులకు తొలి రెండు కాన్పుల్లో ఆడ పిల్లలే జన్మించారు. మళ్ళీ మూడవ కాన్పులో కూడా ఆడ బిడ్డే పుట్టింది. ఇది సహించలేని తండ్రి ఆంజనేయరెడ్డి భార్యలేని సమయంలో ముక్కుపచ్చలారని పసికందుపై విషప్రయోగానికి పాల్పడ్డాడు. ఇంట్లో ఉన్న ఫ్లోరైడ్ మందును పసికందు నోటిలో వేసి పరారయ్యాడు. బయటకు వెళ్లిన తల్లి ఇంటికి వచ్చేసరికి బిడ్డ నుండి వస్తున్న దుర్వాసన చూసి ఆందోళనకు గురైంది. వెంటనే పసికందును తీసుకొని స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించింది. బిడ్డ పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో మదనపల్లె ఆసుపత్రికి తీసుకొచ్చింది. ఇక్కడ వైద్యులు చికిత్స నిర్వహించి పరిస్థితి ఆందోళనకరంగా ఉందంటూ తెలిపారు. ఆడబిడ్డ పుట్టిందన్న నెపంతో బంగారులాంటి పండంటి బిడ్డపై కసాయి తండ్రి విషప్రయోగానికి పాల్పడడం మండలంలో సంచలనం రేపింది. అయితే గతంలో కూడా భార్య గర్భవతిగా ఉన్నప్పుడే తనకు ఆడబిడ్డను జన్మనిస్తే నిన్ను సైతం వదలుకొంటానని పలుమార్లు హెచ్చరికలు చేసి ఆమెను వేధింపులకు గురిచేసినట్లు కూడా నాగమణి ఆసుపత్రిలో బోరున విలపిస్తూ చెప్పుకొంది. ఏది ఏమైనా కన్నబిడ్డపై విష ప్రయోగానికి పాల్పడిన కసాయి తండ్రిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ మహిళా సంఘాలు నినాదాలు చేస్తున్నారు. పరారీలో ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలంటూ కోరుతున్నారు.

# ఆగని అతివల ఆక్రందన

## ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లో 'అభయ్' అత్యాచారం వంటి నేరాలు ఇప్పటికీ జరుగుతూనే ఉన్నాయ్!



రాష్ట్రంలో అతివల ఆక్రందనలు కొనసాగుతూనే ఉన్నాయి. రాష్ట్రంలో జరుగుతున్న మొత్తం నేర సంఘటనల్లో మహిళలపై జరుగుతున్న నేరాల వాటా 13% ఉండటం పరిస్థితి తీవ్రతను ప్రస్ఫుటం చేస్తోంది. మహిళలపై జరుగుతున్న నేరాలపై ఇటీవల ఏర్పాటు చేసిన సదస్సులో చర్చ జరిగింది. హత్యలు, హత్యాయత్నాల వంటివాటిలో పెద్దగా పెరుగుదల నమోదు కాకపోగా, దోపిడీలు, బందిపోట్ల వంటి నేరాలు తగ్గుముఖం కాగా, మరో వైపు మహిళలపై నేరాలు మాత్రం విపరీతంగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

మహిళలపై జరుగుతున్న నేరాల్లో మన రాష్ట్రం ముందు వరసలో వుంది. జాతీయ నేరాల నమోదు సంస్థ (ఎన్‌సిఆర్‌బీ) గణాంకాల ప్రకారం దేశం మొత్తం మీద మన రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో మహిళలపై నేరాలు నమోదవుతున్నాయి. మహిళలతో అసభ్యంగా ప్రవర్తించటం వంటి నేరాల్లో దేశం మొత్తంలో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. వేధింపులలో రెండోస్థానంలో, వరకట్న హత్యల్లో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. వీటి సంఖ్య నానాటికీ పెరుగుతుండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. గతేడాదితో పోల్చితే ఈ సంవత్సరం మొదటి ఆరు నెలల్లో రాష్ట్రంలో మహిళలపై నేరాల్లో 8.23% పెరుగుదల. అతివల ఆక్రందనల పెరుగుదల మరింత ఎక్కువగా ఉంది. అత్యాచారాల్లో గతేడాది మొత్తం మీద 1308 కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం మొదటి అయిదు నెలల్లో మే నాటికే 733 నమోదయ్యాయి. ఇదే రీతిన కొనసాగితే సంవత్సరానికి ఈ సంఖ్య 1500 చేరుకునే అవకాశం ఉంది. అపహరణ కేసులదీ ఇంచుమించు ఇదే పరిస్థితి. అధికారులు ఎన్ని చర్యలు చేపడుతున్నా ఫలితం శూన్యం.

**'అమ్మ' జన్మనిచ్చిందంటే ఆ'విడ కది పునర్జన్మే!**
**ఆడపిల్లను కన్నదని 'అమ్మ'ని ఇంటి నుంచి తరిమేస్తున్నారు!**
**కొందరిని బ్రతుకు నించే తరిమేస్తున్నారు!**
**ఆడపిల్లను ప్రసవించడానికి 'అమ్మ' ఒక్కతే కారణమా?**
**'అమ్మ'లు పెద్ద సాహసాలు చేసారు!**
**అంతరిక్షనౌకలో వెళ్లి గ్రహయానం చేసారు!**
**అసాధ్యమైన పర్వతశిఖరాల అధిరోహించారు.**
**దేశాధ్యక్షులయ్యారు! లోక్‌సభాధ్యక్షులయ్యారు!**
**రక్షణ మంత్రులయ్యారు! ప్రధాన మంత్రిణి,**
**న్యాయాధీశులయ్యారు! సైన్యాధినేతలయ్యారు! ఏ౦వి లాభం?**
**అన్నీ ఉండీ, అల్లుని నోట శని అనే సామ్యంలో 'అమ్మ'లు ఆహుతి అవుతున్నారు.**

## ప్రభుత్వం చాలా చేయాలి?

- ⁂ ప్రసవ ఖర్చులు భరిస్తూ, పుట్టిన స్త్రీ శిశువు పేర కనీసం రూ.25,000లు బ్యాంకులో వేయాలి.
- ⁂ ఆమె చదువుల కయ్యే ఖర్చులు ప్రభుత్వమే భరించాలి!
- ⁂ ఆమె పెళ్లికి లక్షరూపాయలు యివ్వాలి.
- ⁂ కట్నం యిచ్చినా, తీసుకున్నా కఠినంగా శిక్షించాలి.
- ⁂ ఆడపిల్ల పేరిట పది లక్షలకు తక్కువ గాకుండా ఇన్సూరెన్స్ చేయాలి!
- ⁂ లక్షలూ, కోట్లూ దుబారాగా పెళ్లి ఖర్చులు పెట్టేవారిని, లక్షలకు లక్షలు దోచే కళ్యాణ మండపాల వారినీ కఠినంగా శిక్షించాలి.
- ⁂ భ్రూణహత్యలూ, కిడ్నాపులూ, సామూహిక అత్యాచారాలు చేసే వారినీ, ప్రేమా, గీమాయని ఇంటి నుండి పారిపోయే పిల్లల్ని అక్కడకక్కడే కాల్చేయాలి. ఇది బలవంతపు పెళ్లిళ్లు చేసే వారికి వర్తిస్తుంది.

## ఆరేండ్ల లోపు బాలికల సంతతి ఆరళ్లతో అర్థంతరంగా హరించుకుపోతున్నది! 40వ అంతర్జాతీయ మహిళాదినం అట్టహాసంగా జరిపిన ప్రయోజనమేమున్నది?

స్త్రీ కుర్చీకోసం పాటుపడుతున్న అహర్నిశమ, తోటి స్త్రీ సంక్షేమం కోసం పాటుపడటం లేదు. రోజూ అనేక భ్రూణహత్యలు జరుగుతున్నాయ్. భూమి మీద పడకుండానే ఆడపిల్లలు పిండం రూపంలో నసిగిపోతున్నారు.

పత్రికల్లో వ్రాస్తూ పరవశింప, సమాజం ప్రభుత్వం, ప్రజానాయకులూ ప్రేక్షకత్వ స్థానాల్లో ఉన్నారు. దిన దినమూ వార్తలు వస్తున్న తీరు గమనిస్తున్నాం.

చెత్తకుప్పలోనే అప్పుడే పుట్టిన ఆడ శిశువు! రోడ్డుప్రక్కనే కుక్కలు పీక్కుని తింటున్న ఆడశిశువు! భార్యకు ఆడపిల్ల పుట్టిందని తల్లీ బిడ్డల్ని నరికేసిన కసాయి! ఆడ పిల్ల పుట్టిందని అత్తమామలు తరిమేస్తారనే భయంతో రాత్రికిరాత్రే శిశువును స్మశానంలో విడిచివచ్చిన స్త్రీ! మూడేండ్ల ఆడపిల్లపై అత్యాచారం! అటు పిదప గొంతు నులిమి చంపెయ్యడం! ప్రేమించలేదని తోటి విద్యార్థినిని కత్తితో పొడిచి చంపడం – ఆసిడ్ పోసి బ్రతికీ చచ్చిపడుండమనడం!

ఓ ప్రక్క పుట్టకుండా చంపేసే బ్రహ్మ రాక్షసుడు! పొరపాటున పుడితే పెరగనీయని ప్రబుద్ధుడు. ఇవన్నీ గుప్పుమనిపిస్తూ ప్రకటించేవారు– **ఓరీ వెధవాయ్! నీకు జన్మనిచ్చిన తల్లి స్త్రీ రా! నీ కామాన్ని తీరుస్తూ, వండి తిండి పెట్టే భార్య స్త్రీరా! స్త్రీ లేకుంటే లోకసంతతి లేదురా సృష్టి లేదురా! అని చెప్పేవాడేదీ? విని ఆచరించేవాడేదీ?**

అధవా అన్నిటినీ అధిగమించి పెళ్లీడు కొచ్చిన ఆడపిల్ల ఉంటే చదువుకున్నదా? సాఫ్ట్‌వేర్ ఉద్యోగమా? ఎన్నివేల జీతం? ఎన్ని కాసుల బంగారం అమ్మాయికి పెడతారు, ఎన్ని వెండి సామాన్లు ఇస్తారు? మాకేంవి ఇస్తారని అడిగేవారే! అయినా పరువుకో, ప్రతిష్ఠకో ఇవన్నీ చేస్తున్న బుద్ధిలేని జనులూ ఉన్నారు.


Beautiful City - Beautiful Hotel




Forevear your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatnam - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225


గ్రామాలెపుడు కుదించుకుని పోయాయో పట్టణాలల్లోని పెళ్లి సత్రములు ఎప్పుడు తరిగిపోయాయో, దేవాలయాల్లో పెళ్లి చేసుకునే పద్ధతి ఎప్పుడు మారిపోయిందో– అప్పుడే ఆడ పిల్ల తండ్రికి దుర్లభమైన కష్టం ఏర్పడింది. అలా మధ్యతరగతివారు, శ్రీమంతుల భరోసా లేకపోతే పెళ్లిళ్ల వారు ఉండరు.

కట్లపాము కరిస్తే, కట్టుకట్టుకూ ఎన్నెన్ని ఎక్కెళ్లు వస్తాయో, ఆడపిల్ల జననం నుంచీ అన్ని కష్టాలొస్తున్నాయ్. పురిట్లోనే ఉసురు తీయడం అది తప్పిందా, బడికి వెళ్లి తిరిగి వస్తుందన్న నమ్మకం లేదు. స్కూలు, బస్సులో, రైలులో, తరగతిలో, మరుగుదొడ్లలో, కళాశాలల్లో, వసతి గృహాల్లో, చివరికి ఇంట్లో కూడా స్త్రీకి జీవ భద్రతా, శీల భద్రతా కొరవడుతున్నాయ్.

ముఖ్యంగా సినిమాలు, బుల్లితెర సీరియళ్లు, పత్రికల కథనాలు, ఫ్యాషన్లు, అర్థనగ్నాలంకరణలు, జుట్టు విరబోసుకోవడాలు, పసుపు, కుంకుమలు ధరించకపోవడం, ప్లాస్టిక్ బొట్లు, మట్టిగాజులు వేసుకోకపోవడం, కాటుక, గోరింటాకులు కాళ్లకు చేతిలో పెట్టుకోకపోవడం, పండుగలు, పర్వాలలోనైనా, పసుపూ, పారాణులు వ్రాసుకోకపోవడం, మంగళ, శుక్రవారాలనాడైనా ముఖానికంత పసుపు రాసుకోకపోవడం, విధవో, పుణ్యస్త్రీయో తెలియకుండా అలంకరణ, పెదవులకు లిప్‌స్టిక్, గోళ్లకు రంగు, కనుబొమలకు బ్లాక్ పెన్సిలు అనారోగ్య లక్షణాలే గాకుండా, అదృష్ట రేఖల్ని తమకు తాముగా ఆడవారు తుడుచుకుపోవడమే జరుగుతున్నది. తెలుగు స్త్రీ జనాభాలో పరికిణీ, పై కండువాలు వేసుకునే కన్నె పిల్లలు, నిండుగా చీర కట్టి, రవికో, జాకెట్లో ధరించేవాళ్లు నాలుగోశాతమైనా ఉన్నారా? సినిమాలూ బుల్లి తెర సీరియల్ బుగ్గిలూ ఒకింత అన్యాయాన్ని నూరింతలుగా చేసే ప్రచార మాధ్యమమే దీనికి కారణం. ప్రతీ ప్రసవమూ ఆ తల్లికి మరణమే!

**కనడంలో వారి స్వార్థం అస్సలేదు!**

కడుపు చించుకుని వచ్చే బిడ్డ భూగడ్డపై పడినప్పట్నుంచీ ఆ బిడ్డ నడక నేర్చేవరకూ ఆ తల్లి కనురెప్పపాటు కూడా విడిచి ఉండదు. అలాటి ఆడజన్మకు అందరూ ప్రణమిల్లాలి! అదిపోయి పోయి ఆ తల్లి ప్రాణాలు తీయడమా? ●



# శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు



83

## పదమూడవ అధ్యాయము - క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగము

'అసక్తిరనభిష్వంగః పుత్రదార గృహాదిషుః – 'ఆదిషు' అను పదములో ధనము, క్షేత్రము, మున్నగునవి చేరును. గృహస్థాశ్రమమునందున్నవారీ వాక్యమును బాగుగా గమనించవలెను. కుటుంబము, బంధువులు, ధనము మున్నగునవి ఉండుటలో తప్పులేదు. కాని వానియందు తాదాత్యము– సంసక్తి లేకుండ ఉండవలెను.

'నిత్యం చ సమచిత్తత్వమ్'– ఇష్టానిష్టోపపత్తిషుములందు సమత్య బుద్ధి ఎప్పుడో ఒకప్పుడు కాదు, ఎల్లప్పుడు ఉండవలెనని 'నిత్యం' అను పదముచే సూచితమగుచున్నది. 'అనన్యయోగేన'– దైవము తప్ప ఇతరములగు దృశ్య వస్తువులను గూర్చిన సంకల్పము లెవ్వియు మనస్సునకు రానీయకుండుటయే అనన్య యోగము. భక్తి యోగముగాని, ధ్యానయోగము గాని ఈ అనన్యముతో చేరినపుడే శక్తివంతము కాగలదు.

'భక్తిరవ్యభిచారిణీ'– భక్తి చంచలముగ నుండరాదు. అచంచలమైన భక్తినే ఆశ్రయించవలెను. ప్రారంభస్థితిలో అట్టి నిశ్చల భక్తి అనగా నిరంతరము దైవము పైననే మనస్సు నిలుపుట– సాధ్యము కాకపోయిననూ, ప్రయత్నాశియముచే అట్టి స్థితిని (ఏకాంత భక్తిని) యెప్పటికైనను సంపాదించియే తీరవలెను.

'వివేకదేశసేవిత్వమ్'– ప్రారంభదశలో ప్రాపంచిక మనస్తత్వముగల జనుల వలన విక్షేపము కలుగుకుండునిమిత్తము సాధనను ఏకాంత స్థలమున కొనసాగించుట ఉత్తమము. అట్టి ఏకాంత స్థలమును వారివారి గృహము నందు ఏర్పాటుచేసికొనవచ్చును. ఒక ప్రత్యేకమగు గదిని ధ్యానాదులకై వినయోగించు కొనవచ్చును.

'అరతిర్జనసంసది'– మొదట దుర్జన సాంగత్యమును వదలి సత్సాంగత్యమును, సత్పురుషుల సహవాసమును ఆశ్రయించి, సద్బోధలను బడసి, ఆ బోధలను హృదయంగ మొనర్చుకొనుటకై పూర్ణముగ అనుష్టించుట కొఱకై జనసమ్మర్ధము లేని ఏకాంతస్థలమున సాధన చేయవలెను అనియే భావము. అంతియే కాని సత్సహవాసము కూడదనికాదు.

'అధ్యాత్మజ్ఞాననిత్యత్వమ్'– అధ్యాత్మజ్ఞానము, దైవసంబంధమైన స్మృతి ఎపుడో ఒకానొకవేళ ఉండుట చాలదనియు, నిరంతరము అట్టి జ్ఞానము హృదయమున వెలుగొందుచుండవలెననియు, ఇట బోధింపబడినది. రాత్రి కాలమున ఏ క్షణమున చేతి నుండి దీపము తొలగిపోవునో, ఆ క్షణముననే అంధకారము వచ్చి ఆవరించును. అట్లూ జ్ఞానదీపమును జారవిడిచినతో వెనువెంటనే అజ్ఞానతిమిరము ప్రవేశించి జీవుని అధోగతికి త్రోసివేయగలదు. కాబట్టి సాధకులు బహుజాగరూకులుగనున్నవారై, 'అధ్యాత్మజ్ఞాన నిత్యత్వమ్' అను ఈ భవద్వాక్యమును మఱల మఱల స్మరించుచు మాయను దరికి జేరనీయక చూడవలెను.

'తత్త్వ జ్ఞానార్థదర్శనమ్'– తత్త్వ జ్ఞానమును మాటలచే చెప్పుట చాలదనియు, ప్రత్యక్షముగ దర్శించవలెననియు, అనుభూతమొనర్చుకొనవలెననియు ఆదేశింపబడిది.

'అజ్ఞానం యదతో2న్యథా'– ఈ అమానిత్వాది గుణములకు విరుద్ధములైన గుణములన్నియు అనగా దంభదర్పాదులన్నియు అజ్ఞానమే యని అర్థము.

**13. జ్ఞేయం యత్తత్ప్రవక్ష్యామి యజ్జ్ఞాత్వాఽమృతమశ్నుతే**
**అనాదిమత్పరం బ్రహ్మ న సత్తన్నాసదుచ్యతే**

వ్యాఖ్య:– ఇక్కడ నుండి మొదలుకొని ఆరు శ్లోకముల వఱకు జ్ఞేయమగు పరమాత్మ స్వరూపమును వర్ణించుచున్నారు. జ్ఞానమాత్రముతో సంతృప్తి నొందక జ్ఞేయమును గూడ ప్రతివారును తప్పక పొందితీరవలెను. మొదట దుర్గణమునులను పోగొట్టుకొని సద్గుణములను అలవాటు చేసికొనవలెను. తదుపరి ఆ సద్గుణములను గూడ దాటి నిర్గుణ పరమాత్మ సన్నిధికి జేరవలెను. అది యొకటొటియే పూర్ణస్థితి. తక్కినవన్నియు అపూర్ణ స్థితులేయగును. ఇట్టి జ్ఞేయతత్త్వమును బోధించు మతములు లోకమున చాలా అరుదు. ఏలయనిన మతములలో అనేకములు సద్గుణములను బోధించునవే అయియున్నవి. అట్టి స్థితి మంచిదేకాని చాలదు. సాధకుడు సద్గుణ ప్రభావముచే విశుద్ధాంతరంగుడై, అంతటితో తృప్తినొందక ఇంకను పైకిపోయి కేవలము జ్ఞేయవస్తువగు పరమాత్మతోటి తాదాత్మ్యమును బొందవలెను. అదియే జీవుని చరమస్థితి. అట్టి స్థితిని జేరువఱకును సాధన నెవరును వదలరాదు. కావున గీతయందు భగవానుడు జ్ఞానగుణములతో పరితృప్తిని బొందకు అనుచు జ్ఞేయమును గూడ జెప్పి జీవుని అద్వైత తత్త్వముల మూడింటిని బోధించుట వలన నిది పరిపూర్ణ శాస్త్రమని విజ్ఞులు పలుకుచున్నారు.

'ప్రవక్ష్యామి'– లెస్సగా జెప్పుచున్నాను– అధ్యాత్మ బోధయందు శ్రీకృష్ణపరమాత్మ యొక్క అపరిమితమైన ఉత్సాహము ఈ పదముచే ద్యోతకమగుచున్నది.

'యజ్జ్ఞాత్వాఽమృతమశ్నుతే'– జ్ఞేయ వస్తువగు పరమాత్మ నెఱింగినచో కలుగబోవు గొప్ప ఫలితము ముందుగానే తెలిసియున్నచో దానిని పొందుటకై సాధకుడు. ఆనందముతో, ఉత్సాహముతో ముందునకు బయలుదేరగలడు. కనుకనే భగవారు డిచట జ్ఞేయస్వరూపమును వర్ణింపబోవుచు ముందుగనే దాని ఫలితమును చెప్పివైచిరి. అమృతత్వమే, మోక్షమే దాని ఫలితము. అహా! ఎట్టి మహత్తర ఫలితము! చిన్న చిన్న ప్రాపంచిక వస్తువులపై పెనగులాడుటకంటే మహోన్నతమైన ఈ జ్ఞేయవస్తువును పొందుటకై జీవుడేల కృషి సల్పరాదు!

'స సత్తన్నాసదుచ్యతే' – అది సత్తుకాదని చెప్పుదాని భావము దృశ్య వస్తువు వెల గోచరము కానదియే. అంతియే కాని అది లేదని భావము కాదు.

**14. సర్వతః పాణిపదం తత్సర్వతో2క్షి శిరోముఖమ్**
**సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి**

వ్యాఖ్య:– ఆ పరబ్రహ్మను (పరమాత్మ) సర్వత్రనేత్రములు, చెవులు,ముఖములు గలిగియున్నది చెప్పుటవలన, జీవులు చేయు పుణ్యాపాపకార్యముల నన్నింటిని ఆతడు సదా గమనించుచునేయున్నాడని స్పష్టమగుచున్నది. ఈ సత్యమును తెలిసికొనినచో నిక పాపకృత్యముల నెవడు చేయగల్గును? మనస్సునందును ఆ పరమాత్మ వ్యాపించియుండటవలన జీవుడు చేయు ప్రతిసంకల్పమున్ను ఆతని దృష్టియందు పడుచునే యుండునని భావము. ఇక్కారణమున ఏకార్యమైనను, ఏసంకల్పమైనను, అది యెంత రహస్యమైనది అయినప్పటికిని సర్వాంతర్యామియగు భగవంతునకు తెలియకపోదు. కాబట్టి జీవులు తమ యాచరణ విషయమై బహుజాగరూకులై పాపకార్యములను, పాపసంకల్పములను విడనాడి సన్మార్గమునే చేబట్టవలెను.

దేవుడెచటనున్నాడు? అను ప్రశ్నకు సర్వత్ర వ్యాపించియున్నాడని యిట సమాధనమొసంగబడెను.

'సర్వమావృత్య తిష్ఠతి'– సమస్తదృశ్యమును ఆవరించియున్నదని చెప్పుట వలన ఆత్మ దృశ్యము కంటె పరమై (అతీతమై) యున్నదని తేలుచున్నది. ఆవరించు వస్తువు ఆవరింపబడు వస్తువు కంటె అతీతమైయుండవలెనుగదా! దృగ్వస్తువగు ఆత్మ (బ్రహ్మము) దృశ్యమునంతను ఆవరించి తనయందుంచుకొనినది. తన గుప్పిటయందు పెట్టుకొనినది. కాబట్టి అల్పమగు దృశ్యము నాశ్రయింపక, మహత్తరమగు దృగ్వస్తువునే (పరమాత్మనే) ఆశ్రయింపవలయును అన్నది పరమాత్మ సంకల్పం. *(తరువాయి వచ్చే సంచికలో)*

రాబడిని పెంచే లక్ష్మీ స్వరూపమైన
ధర రూ. 400/- మాత్రమే
**లక్ష్మీ గవ్వలు**
Lakshmi Gavvalu



లక్ష్మీ గవ్వలు లక్ష్మీ స్వరూపం. ఇందులో లక్ష్మీదేవి నివాసమై ఉంటుందని పురాణాలు ఉద్ఘాటిస్తున్నాయి. ఓ తెల్లని వస్త్రానికి పసుపు పూసి అందులో ఈ లక్ష్మీ గవ్వలను మూటగట్టి ఇంట్లో పెట్టుకుని పూజిస్తే కుటుంబ సభ్యుల మధ్య అభిప్రాయ బేధాలు తొలగి ఒకరికొకరు సహాయ సహకారాన్ని అందించుకుంటూ ఆనందంగా జీవితాన్ని గడుపుతారు. రాబడి పెరుగుతుంది. అనారోగ్యం తొలగుతుంది. వ్యాపార స్థలంలో పెట్టుకుంటే వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. పనివాళ్ళు నుండి మీకు ఎటువంటి ఒత్తిళ్ళుండవు. మీరు కోరిన విధంగా మీపై గౌరవ మర్యాదలతో పనిచేస్తారు. ఉద్యోగస్తులు జేబులో పెట్టుకుంటే తోటి ఉద్యోగస్తులనుండి సమస్యలు రావు. ఈ గవ్వలను తాకి ఏ పని మొదలెట్టినా అది విజయవంతమౌతుంది.

డా.ముల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర సామగ్రి కావల్సినవారు మాకు ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే, పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్ మ్యాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

Estd. 1975
:09840259871, 04424837505
BAKTHITODAY PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM
Balabharathi Nilayam, Post Box No. 2645, New No. 49
Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
www.bakthitoday.blogspot.com ; www.indiamart.com/bakthitoday-pavithra

# విశ్వయోగి విశ్వంజీ విరచిత భూమాత వందనం!



*మాతా మనసా స్మరామి, భూమాతా శిరసా నమామి!*
*పంచభూత సమైక్య స్వరూపిణీ*
*పంచప్రాణ ప్రమోద పరాయిణీ*
*మాతా మానసా స్మరామి! భూమాతా శిరసా నమామి.*
*సకల చరాచర జీవదాయిని*
*సర్వమానవ ప్రాణ ప్రదాయిని*
*విశ్వవిరాజిత తేజో రూపిణి*
*విశ్వప్రియే! విశ్వ ప్రేమాను రాగిణి*
*మాతా మనసా స్మరామి! భూమాతా శిరసా నమామి!*
*పంచభూత సమైక్య స్వరూపిణి*
*పంచప్రాణ ప్రమోద పరాయిణి*
*మాతా మనసా స్మరామి!*

(భూమాతను కొలిచినట్లయితే పంచభూతాలను కొలిచినట్లే అవుతుంది. పంచ ప్రాణాలను సంతోషింపచేసినట్లవుతుంది యనెడిది విశ్వగురు అభిప్రాయమై ఉన్నది. ఇందంతరార్థం ఎంతో ఉన్నది.)

# 'తొలకరి' చినుకును కురిపించిన - పింగళి లక్ష్మీకాంతం కవి!-

తెలుగు సాహిత్యాన్ని 'వేకు మెలకువ'గా, బోసిపాపల 'పాలబువ్వ'లా హృదయాలకు హత్తుకునేలా కవితలు వ్రాసినవారున్నారు. అలాంటి మహాకవుల్లో పింగళి లక్ష్మీకాంతంగారిని గురించి చెప్పుకోవాల్సిన అవసరం ఎంతో ఉన్నది. పింగళి లక్ష్మీకాంతంగారితో పోల్చి చెప్పగల కవులు అరుదేనని చెప్పాలి.

జంటకవుల ప్రతిభా ప్రాచుర్యం కల ఆ రోజుల్లో వేంకట లక్ష్మీకాంతం కవులుగాను, పింగళి- కాటూరి కవులుగాను ప్రసిద్ధినొందడంతో పింగళి లక్ష్మీకాంతం గారిని విడమరచి యెతింగి ఉన్నవారు అరుదు.

ఆ రోజుల్లో పెద్ద పెద్ద కవులందరూ తిరుపతి వేంకటకవుల శిష్యులమని ఘనంగా చెప్పుకునేవారు. 'పింగళి' లక్ష్మీకాంతంగారు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారి ప్రత్యక్ష శిష్యులు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, త్రిపురనేని రామస్వామి చౌదరి వంటి ఉద్దండులతో, చెళ్ళపిళ్ళ వారి శిష్యరికం చేసి, స్వయం ప్రతిభా సంపత్తితో మధురపండిత రాజం, గంగాలహరి, తేజోలహరి, ఆత్మలహరి, ఆంధ్రవాఙ్మయ చరిత్ర వంటి ఉత్తమ గ్రంథ రచనలను చేశారు. తిరుపతి వేంకటేశ్వర విద్యాలయంలో ఏడేండ్లు ఆచార్యునిగా పనిచేసారు. మరణించేవరకు తెలుగు అకాడమీకి సేవలు చేశారు. అధ్యాపక వృత్తిలో పింగళివారు మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. 1930 దశకంలో తెలుగు బిఏ, ఎంఏ పట్టభద్రులకు పాఠ్య ప్రణాళికను నిర్దేశించిన సాహితీవేత్త.

వారి రేడియో ప్రసంగం, గౌతమ వ్యాసాలనే పుస్తకాలు పేరెన్నికగన్నాయ్.

సాహిత్య శిల్ప సమీక్ష, పల్నాటి వీరచరిత్ర, సంస్కృత కుమార వ్యాకరణం, ఆంగ్లదేశ చరిత్ర, మహాత్మాగాంధీ చరిత్ర, 'మానవులందరూ సోదరులు' అనే విభిన్న వృత్తాలపై ఆయన రచనల్ను చేశారు.



పింగళి లక్ష్మీకాంతంగారు 1924 సం॥ములో 'తొలకరి' రచన తెలుగు సాహిత్య స్వాతి చినుకును ముత్తెపు మెరుపులా సాహితీ లోకంలో ప్రాచుర్యం పొందింది.

13, 14 శతాబ్దముల్లో ప్రారంభమైన జంట కవుల సంప్రదాయం 19, 20 శతాబ్దాల నాటికి విజయ పంథాన నడిచింది. తిరుపతి వేంకటకవులు, కొప్పవరపు కవులు, వేంకట పార్వతీశ కవులు, పింగళి కాటూరి కవులు తమ రచనలతో సాహితీ భేరిని ధ్వనింపచేశారు. అనేక 'రాజాస్థానములకు వెళ్లి విజయ పత్రాలను సంపాదించారు. అటువంటి సాహితీ ప్రచండ భేరి నినాదం దుందుభినాదం ఝూమ్ఝూమ్మనిపిస్తున్న రోజుల్లో పింగళివారి కవిత్వం ఝుంఝూ మారుతంలా ఆంధ్రదేశం నలుమూలలా వ్యాపించింది. మరో విశేషమేమన 1894 సం॥ము జనవరి 10న జననమందిన లక్ష్మీకాంతంగారు1972 వ సం॥ములో అదే జనవరి 10వ తేదీన కన్ను మూసారు. ఆయన జయంతీ, వర్ధంతీ ఒకే రోజు కావడం కవి చరిత్రలో విశేషం. ●

భగవంతునికి భక్తునికి
అనుసంధానమైనది
AMBICA DURBAR BATHI
అంబికా దర్బార్‌బత్తి

# అలుపెరుగని కూచిపూడి నృత్య గురువు
# వెంపటి పెద సత్యం



తెలుగు సినీమాల్లో కూచిపూడి నృత్యానికి నాంది పలికినవాడూ, ప్రేక్షకుల పరవశనాడిని పట్టుకున్నవాడు వెంపటి పెద సత్యం.

వెంపటి వంశపు తిలకునిగా పెద సత్యం వేసిన పెద్ద బాట మీదే తెలుగు చిత్రసీమలో కూచిపూడి నృత్యానికి ప్రాధాన్యత వచ్చింది. చలనచిత్రముల్లో, యీ సాంప్రదాయ నృత్యాన్ని సినిమా నిర్మాతలూ, దర్శకులూ, ప్రేక్షకులూ నృత్య రసరంజితులయ్యారు గానీ, ఒక్కరూ ఆ నృత్యాన్ని కూచిపూడి నృత్యంగా గుర్తించలేదు. చాలామంది భరతనాట్యమనే భావించారు. దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో అందరూ ఈ నృత్యాన్ని చూసి సమ్మోహితులైనవారే.

1941 సంవత్సరము నుంచీ ఈ కూచిపూడి నృత్యాన్ని రసరమ్యంగా తీర్చి దిద్దిన వాడు వెంపటి పెద సత్యమే అన్నది సత్యము. ఆ సత్యానికి వెంపటి చిన సత్యం సోదరుడన్నది మరొక సత్యము. 'భక్తిమాల' తెలుగు చలనచిత్రంలో కూచిపూడి నృత్యశైలికి 'నాంది' పలికినవాడు వెంపటి పెద సత్యం– అనడంలో ఎటువంటి సందేహమూలేదు. ఈయన సమకాలికునిగా సమ ఉజ్జీగా ప్రవేశించినవారు వేదాంతం రాఘవయ్య. వీరిద్దరూ కలిసి శివపార్వతి, రాధాకృష్ణ వంటి అసంఖ్యాకములైన నృత్య ప్రదర్శనములను కూడా దర్శింపచేసి జనులను నృత్యమోహనా కారుల్ని చేసారు. వేదాంతం రాఘవయ్య కూచిపూడి భాగవత సాంప్రదాయపరమైన స్త్రీ పాత్రలను ధరించేవారు, వెంపటి పెద సత్యం పురుషపాత్రలను ధరించేవారు. ఆ కాలంలో కూచిపూడి నృత్య ప్రదర్శనల్లో స్త్రీలు భాగస్వామ్యం కావడం లేదు. ఒక్క సినిమా రంగంలోనే స్త్రీలు కూచిపూడి నృత్యములను చేయడమనే పద్ధతి ప్రాచుర్యంలోనికి తెచ్చింది పెద సత్యమే! తమిళచిత్రాల్లో కూచిపూడి నృత్య సరళిని వెంపటి పెద సత్యం, వేదాంతం రాఘవయ్య, పసుమర్తి కృష్ణమూర్తి, పి.జె. శర్మ వంటి ప్రభృత కూచిపూడి నృత్య గురువులు ప్రవేశపెట్టడంతో ప్రేక్షక జనానికి పరిశ్రమకూ ఓ గొప్ప ప్రాచీన నృత్య సాంప్రదాయాన్ని ప్రవేశపెట్టిన ఖ్యాతి దక్కింది.

మెప్పుకోలుగా చెప్పుకోవాలంటే కూచిపూడి నృత్యాన్ని జనాహ్లాదకరంగా తెలుగు సినిమాల్లో ప్రవేశ పెట్టిన ఖ్యాతి వెంపటి పెద సత్యంకు దక్కుతుందనే సత్యం వాస్తవం. వెంపటి చిన సత్యంకు స్ఫూర్తి ఆయననే చెప్పాలి.

> **కూచిపూడి నృత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఖ్యాతి,**
> **సుదీర్ఘ కృషి వెంపటి చిన సత్యందేనని ఘంటాపథంగా చెప్పవచ్చు.**
> **ఆయన ఉచ్ఛ్వాసనిశ్వాసలూ, ఊపిరి ఊపిరిలు**
> **కూచిపూడి నృత్యానికే అర్పితం చేసిన అతి నిరాడంబర**
> **గురు తాంబూలం ఆయనకే ఇవ్వాలి.**

1941 సం॥ము నుంచీ దక్షిణ భారత చలనచిత్ర రంగంలో నాట్యసరళిలో సనాతన అధునాతన సరళులను మేళవించి, సముల్లసిత కళారసార్తి వెంపటి పెద సత్యం అనే సత్యం ఆయన ధరించిన నవాబుల టోపీ, నుదుట కుంకుమబొట్టు, నున్న (ఫ్రెష్‌గా అంటే బాగుంటుందేమో)గా ప్రస్ఫుటంగా ఉన్నాయి ఆ మోములో ఇంకేఁవిటో కొత్త కొత్త సరళిలో యోచనా దృష్టీ, నిరంతర కృషీవలత్వానికి చిహ్నంగా కనిపిస్తున్నది. ఏ మహా జీవనది యైనా తన ప్రవాహగతిని అప్రతిహతంగా వేగోధృతిగా, తనదైన దిశనీ ఒరవడినీ సంతరించుకున్న చందంగా కూచిపూడి కళాసాంద్ర సురభిళత్వాన్ని చలనచిత్రావని నందు వ్యాపించచేసినవాడు, ఎంతగానో ఆంధ్రులు అర్రులు రుచిగా తినే ఆవకాయను కొత్తలో వేడి వేడి అన్నంలో కలిపిపెట్టి, అందు పూసకట్టిన నెయ్యిని నంజుకుంటూ తింటూ ఎంతగా ఊరిపోతామో అంతగా రుచులూరునట్టు జూచి మురిసిపోయేవారు. వేదాంతం రాఘవయ్య దర్శకత్వం చేపట్టిన చిత్రాలకు వెంపటి పెద్ద సత్యమే నృత్య దర్శకత్వం తనదైన కూచిపూడి శైలిలో నర్తింప చేసి, దక్షిణాత్య భాషల వారందరి మన్ననలనూ పొందారు. నర్తనశాల, పాండవవనవాసం, శ్రీకృష్ణపాండవీయం, సువర్ణసుందరి వంటి ఉజ్వల జలదిత పౌరాణిక చిత్రాలు వంటి 300 చిత్రాల పైచిలుకు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషా చిత్రాలకు సుస్మరణీయమైన నృత్యాలతో అటు నిర్మాత దర్శకులను, ఇటు వివిధ రంగాల ప్రేక్షకులనూ మురిపించి, మైమరపించిన నృత్యాచార్యుడు పెద్దసత్యం. కూచిపూడి నృత్య కళా కేంద్రం స్థాపించి ఎందరో శిష్యులను తనంతటి గురువులుగా, నర్తకులుగా తీర్చిదిద్దారు. కూచిపూడి నృత్యమూర్తి త్రయంలో ఒకరైన వేదాంత లక్ష్మీనారాయణ శాస్త్రిగారి వద్ద 13 వ సంవత్సరం నుంచీ శుశ్రూష చేసి, గురువుగారి నృత్య ప్రణతులన్నిటినీ ఔపోసన పట్టిన అద్వితీయ ప్రతిభాశాలి వెంపటి పెద సత్యం.

కూచిపూడి నృత్యంలోనే గాకుండా, భరతనాట్యం, కదకళి కూడా అభ్యసించి, స్వయంగా నర్తనం చేసి సెహబ్బాష్ అనిపించుకున్న సందర్భాలున్నాయ్. ప్రఖ్యాత సాహితీవేత్త, చిత్రకళాకారుడైన అడవి బాపిరాజుగారి చిత్రకళా శేముషిని చూచి అబ్బురపడుతూండే పెద సత్యం వారికి తానూ, తనకు వారూ అత్యంత సన్నిహితులయ్యారు. కళను కళ కలుపుతుందనే సామ్యం యిక్కడ నిజమనిపించింది.

కూచిపూడి నృత్యానికి పర్యాయపదం వెదుక్కోనవసరం లేదు. వెంపటి, వేదాంతం వంశీయులే ఆ నృత్యాన్ని పుణికి పుచ్చుకున్నవారూ, ఆ నృత్యానికి అంకితమైనవారు ఈ రెండు వంశాలవారేనని చెప్పాలి. నర్తకులూ, నృత్యాచార్యులూ ఈ రెండు వంశాల నుండే మెండుగా వచ్చారు.

పెద సత్యం కూచిపూడిని సిద్దనాట్యేంధ్ర సిద్ధేంద్రయోగి కాణిచిగా తీర్చిదిద్దిన కూచిపూడిలోనే వేదాంతం సుబ్బారావు, సీతమ్మ దంపతుల కులరత్నంగా పుట్టి, కూచిపూడిలోనే నృత్యారంభాభ్యాసనం, రంగప్రవేశం చేశారు.

కూచిపూడి నేలిననెందరో శ్రీకృష్ణదేవరాయలు, గోల్కొండ పాదుషా తానీషా వంటి పాలక చక్రవర్తులు పాదం మోపి పరవశించిన క్షేత్రం. కృష్ణవేణినది అలల ప్రభావం ఏమోగానీ, మొవ్వలో మువ్వగోపాలుడు క్షేత్రయ్య జన్మకారకుడు సమీపంలోని శ్రీకాకుళంలో వెలసిన ఆంధ్ర మహావిష్ణువు– కృష్ణదేవరాయలు ఆముక్త మాల్యద కావ్యరచనకు ప్రేరణ యిచ్చాడు అలాంటి కృష్ణవేణమ్మ అలల తరంగాల్లో నుండి క్షేత్రయ్య పదాలు, నారాయణ తీర్థుల తరంగాలు సిద్ధేంద్రయోగి కూచిపూడి నృత్యం ఉదయించింది.

సూర్యచంద్రుల నిత్యోదయములవలె సంగీత గజ్జెల నినాదం సజల నిత్య ప్రవాహంలా కెరటాలుప్పతిల్లుతూనే ఉన్నాయ్. ఎందరెందరో పెద సత్యం, చిన సత్యంలా కళా విజ్ఞానఖనిలు ప్రతిభాశాలురల కృషీ లక్ష్యంతో ప్రపంచమంతటా పరివ్యాప్తం చేసారు. సగర్వంగా గిన్నీస్ రికార్డుల్లో నమోదయింది. ●

SRI RAJARAJESWARI
JEWELLERY
The Oldest Jewellery Shop in Pondy Bazaar
81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653
*The Purest Treasurer Mortal Times*
*Afford is Spotless Reputation*

# భరతభూమిలోని స్త్రీలు ధర్మశీలురూ, త్యాగమూర్తులు!

భారతదేశంలో స్త్రీలు ధర్మశీలురూ, త్యాగమూర్తులు, సహనపరులు. భగవంతునిపై అపారమైన భక్తి కలవారు.

భారత స్త్రీలో సేవాభావం ఎక్కువ. పిన్నతనంలో తల్లిదండ్రుల మీద గౌరవ భావం, భక్తిభావం కలిగి ఉంటుంది. పురాణాలపై ఆసక్తి ప్రబలుతుంది. వివాహమైన తరువాత భర్తను దైవంగా కొలుస్తూ, ప్రేమను పంచుతుంది. సంతానం కలిగిన తరువాత వారి పెంపకం విషయంలో అంకిత భావంతో ప్రాణాన్నే సమర్పించుకుంటుంది. మంచి భర్త, మంచి సంతానం కల స్త్రీ స్వాతి వాన చినుకు ఆలిచిప్పలో పడి ముత్యమైనట్లు సుఖమయ జీవితం గడుపుతూ తోటివారికి సేవచేస్తుంది. ఆమె భక్తీ, సేవాభావం, త్యాగశీలంతో భగవంతుని మెప్పుదల సంపాదిస్తుంది. ఇందుకు కుంతీ, ద్రౌపది కృష్ణపరమాత్మపై భక్తి నిదర్శనం. మీరా, సక్కుబాయిలే ప్రామాణికం.



# తురుష్కుల ధాటికి గురియైన కాశీ విశ్వనాధ ఆలయాన్ని పునఃనిర్మించిన స్త్రీ, శిరోమణి రాణి అహల్యాబాయి

భారతదేశంలో తురుష్కులు చేసిన దురాగతాలు ఇన్నీ అన్నీ కావు. కాశీ, అయోధ్య, మధుర, హరిద్వార్, ద్వారక, అవంతి – ఆదిగాగల హిందువుల ఆలయాల్లోని ఆభరణాలు, హుండీల్లోని ధన సంపదల్ను దోచుకునిపోవడమే గాకుండా, ఆలయాలను ధ్వంసం చేయడం, ప్రాకారాలను పగులగొట్టి, ఆ ఆలయాలపైననే వారి మసీదులను కట్టడంల్లాంటి వెన్నో ఘోరమైన తప్పిదాలు చేసారు. గోరీ, గజినీలే కాదు, బాబర్ కూడా ఇలాంటి తప్పుల్ని చేసాడు. అయోధ్యలోని రామ, లక్ష్మణ, భరత, శతృఘ్నులు పిన్నవయసు విగ్రహాలతో నిర్మింపబడిన ఆలయాన్ని శిధిలపరచి, దాని సరసనే బాబర్ మసీదు నిర్మాణం చేయడం, అందులో నమాజ్ చేసేవారు లేకపోయిననూ, కొందరు రామభక్తులు అరుదైన ఆ ఆలయాన్ని తిరిగి కడదామని ప్రయత్నిస్తే, మన భారతీయ నాయకులే ముస్లిములకు తొత్తులై, ఆ ఆలయాన్ని ఇప్పటికీ కట్టనీయకుండా చేస్తున్నారు. (అసూయాగ్రస్థుడైన కేంద్ర మంత్రి అర్జున్‌సింగ్ తన చరిత్రలో పి.వీ.పై ఈవిషయంగా అవాకులూ, చవాకులూ వ్రాయ డం చదివాం. ఇప్పుడీ వ్యాసానికిది అప్రస్తుతం కాబట్టి అసంపూర్ణంగా విడిచిపెడుతున్నాను.)

కాశీ విశ్వనాధుని ఆలయం లోకప్రసిద్ధమైనది. హిందువులందరికీ ఆరాధనీయమైనది. జీవితంలో ఒకసారియైనా కాశీని, విశ్వేశ్వరుని, విశాలాక్షి, అన్నపూర్ణలను దర్శించే ముందు గంగాస్నానం చేసి దర్శించాలని, అదృష్టముంటే అక్కడే ప్రాణాలను (శివాసాయుజ్య) వదిలితే మోక్షమని విశ్వసిస్తాం. ప్రపంచం విలయంలో మొత్తం పుడమి మునిగినా, కాశీ క్షేత్రం మాత్రం మునగదని పౌరాణిక సత్యం.

మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ సమీప గ్రామమైన చౌందిలో 1725 సం॥ము మే 31వ తేదీన గ్రామాధికారియైన మంకోజి సింధే కుమార్తెగా అహల్యాబాయ్ జన్మించింది. పూవు పుట్టగానే కుసుమించినట్టు ఆమె ఎనిమిదేండ్ల వయసులోనే నిత్యమూ శివాలయమునకు వెళ్ళి దర్శనం చేసుకుంటూ, తనకొచ్చిన మాటలతో బిల్వపత్ర పూజలు చేసేది! కుమార్తె తెలివితేటలకు అచ్చెరువొందిన తండ్రి ఆమెకు చదువు బాగా చెప్పించాడు. ఇలా ఆమె రోజూ ఆలయ దర్శనం చేసుకుంటూ శివపూజల్ను చేయడం. పూనా వెడ్తూ దారిలో ఉన్న శివాలయాన్ని దర్శించి, అక్కడ భక్తితో శివార్చన చేస్తున్న అహల్యను మహారాష్ట్ర రాజు పీష్వా బాజీరావు సేనాధిపతి మల్హరిరావు హోల్కర్ చూచి, తనతో రాజధానికి తీసుకుని వెళ్ళి, తన కుమార్డు ఖండేరావు హోల్కర్‌తో వివాహం జరిపించాడు. అప్పుడు జరిగిన యుద్ధంలో భర్త ఖండేరావు హోల్కర్ మరణించాడు. తరువాత మామగారు చనిపోయారు. ఆమె మంచి భక్తురాలు మాత్రమే కాదు, పాలనా సమర్ధత, నీతినిబద్ధత, సత్యసంధత, వీరత్వంగల వనిత. ఆమె శ్రద్ధబూని ఆలయాలు నిర్మించకుంటే పురాణ ప్రసిద్ధి చెందిన ఈ ఆలయాలను చూచి ఉండేవారం కాదు. పిదప తన ఏకైక గర్భసుతుడు మరణించిన తరువాత ఆమె 1767 నుంచీ 1795 సం॥ వరకు ఎంతో సమర్ధంగా రాజ్యపాలనం చేసింది. ఆమెను బ్రిటీష్‌వారు మహా వీరుడైన అక్బర్‌తో పోల్చారు. ఇటువైపు పాలనను విస్తరించి నర్మదా నదీ తీరంలో పెద్ద కోటను నిర్మించింది. జీర్ణాలయాలను పునర్నిర్మించడమే గాకుండా, నీటి వసతికై బావులు తవ్వించింది. రైతులకెన్నో ఉపాదులు కలుగచేసింది. కాశీ విశ్వేశ్వర ఆలయ శిధిలం చూచి, ఆమె మనస్సు చలించి, ఆదిదైవమైన విశ్వనాధునికీ, అన్నపూర్ణ, విశాలాక్షులకూ – కాశీలోనే అనేక ఆలయాలను నిర్మించిన ఘనత అహల్యాదేవి కొక్కరికే చెందుతుంది. శ్రీరామచంద్రునిలా ప్రజారంజక పాలన చేసిన ఆమె గౌరవార్థం ఇండోర్ విమానాశ్రయానికి, విశ్వవిద్యాలయానికి కూడా ఆమె పేరునే పెట్టారు. ఇది భరత స్త్రీలకు మన పౌరులం యిచ్చిన గౌరవం. ●

బలం చేకూర్చి, భయం, పిరికి, పిశాచ, సర్వదోషాలను నివారించే
నరసింహా స్వామి ఉంగరం
ధర రూ. 400/- మాత్రమే
Narasimha Swamy Ring



సన్నగా, బక్కపల్చగా ఉన్నవారు, ప్రతి విషయానికి భయపడేవారు ఈ ఉంగరాన్ని ధరిస్తే బలం, ధైర్యం కలుగుతుంది. ఈ ఉంగరం ధరించడం వల్ల కారాగారవాసం, దాస్యం వంటివి నిర్మూలించబడతాయి. ప్రహ్లాదునికి రక్షణ నిచ్చిన ఈ స్వామి, ఈ ఉంగరం ధరించిన వాళ్ళకు సర్వకాల సర్వావస్థలలోనూ తోడునీడై కాపాడుతాడు. ప్రతి రోజు "ఓం శ్రీం హ్రీం క్లీం ఐం శ్రీ నృసింహ స్వామి దేవతాభ్యో నమః" అనే మంత్రాన్ని పఠించి, ఈ ఉంగరాన్ని తాకితే వారికి ఎదురనేది ఉండదు. చేతబడి, బాణామతి, చిల్లంగి, దృష్టి, సమ్మోహనం, వశీకరణం ద్వారా కలిగే దోషాలను ఇట్టే నివారిస్తుంది. బుద్ధిమాంద్యం వున్నవారు, చురుకుదనం లేనివారు, చదువులో అంతగా రాణించని విద్యార్థులు, జన్మతహా మెదడు ఎదుగుదల సరిగా లేక తెలివితేటలు కరువైన వ్యక్తులు ఈ ఉంగరాన్ని ధరించినట్లయితే అన్ని శుభాలే కల్గుతాయి. ఉగ్ర నక్షత్రజాతకులైన శతభిషా, ఆరుద్రా, జ్యేష్ఠా, స్వాతి, విశాఖ, పూర్వాభాద్ర వారు తమ నక్షత్రానికి ప్రతీకైన ఈ నరసింహస్వామి ఉంగరాన్ని ధరిస్తే కార్యసిద్ధి కలుగుతుంది. సర్పశాపాలు, సర్పదోషాలు, కుజదోషాలు వున్నవారు ఈ ఉంగరం ధరించడంవల్ల ఈ దోషాల ప్రభావం ఉండదు. జన్మతః జాతకంలోని మూడొవ ఇంటిలో శుభగ్రహం ఉండేవాళ్ళకు ధైర్యం ఉండదు. ఇటువంటి వారు ఈ ఉంగరాన్ని ధరించినట్లయితే వాళ్ళకు మంచి ధైర్యం లభిస్తుంది. వాతరోగాలున్నవారు, ఉన్మాదము, పిచ్చి వంటి అపలక్షణాలున్నవారు ఈ ఉంగరాన్ని ధరించడం మంచిది. అంటే వాతంవల్ల వచ్చే కండర, హృదయ వ్యాధులు దీనితో నిర్మూలించబడతాయి. ఇంట్లో ముగ్గురికి రాహుదశ నడుస్తున్నప్పుడు వారు ఈ ఉంగరం ధరిస్తే శుభాలను పొందుతారు. తులారాశిలో రవి ఉన్న వ్యక్తులు దీనిని ధరించడంవల్ల తండ్రితరపు ఆస్తి లభించడమేకాక, తండ్రితో సఖ్యత ఏర్పడుతుంది. రాహువు శుక్రునితో కల్సి మిధునరాశిలో ఉంటే పిశాచ పీడలుంటాయి. అంటే వీళ్ళకు పీడకలలు, ఎవ్వరూ చూడలేనటువంటి దృశ్యాలు కన్పిస్తుంటాయి. వీటిని నివారించడానికి ఈ ఉంగరాన్ని ధరించడం మంచిది. డా॥ చల్లా జయదేవానంద శాస్త్రి

పై పవిత్ర సామగ్రి కావల్సినవారు మాకు ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే, పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్ ఆఫీస్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

Estd. 1975

: 09840259871, 04424837505

BAKTHITODAY PAVITHRA SAAMAGRI PARISODHANA NILAYAM
Balabharathi Nilayam, Post Box No. 2645, New No. 49
Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024
www.bakthitoday.blogspot.com ; www.indiamart.com/bakthitoday-pavithra

*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

HOTEL MAYURA

204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"

# అమెరికాలో పున్నమి తెలుగు వెలుగు చిట్టెన్ రాజు

ఏ దేశమేగినా ఎందుకాలిడినా..
పొగడరా నీ తల్లి భూమి భారతిని"

అన్నారు రాయప్రోలు సుబ్బారావు.

అమెరికా దేశంలోని తెలుగువారు కొందరు అక్షరాలా భాష పాటిస్తున్నారు. తెలుగు సాహితీ సదస్సు మరియు ఎనిమిదవ అమెరికా తెలుగు సాహితీ సదస్సు అంటూ అనేకానేక సాహితీ సదస్సులు వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా అధ్యక్షులు, ప్రసిద్ధ హాస్య రచయిత శ్రీ వంగూరి చిట్టెన్ రాజు ఆధ్వర్యమున అమెరికాలోని అనేక నగరాల్లో వైభవంగా జరిగాయి.

కులాసాయాసలకులులతో, నూతన పరిచయాలతో వంగూరి వారు చక్కటి నుడికారపు తెలుగు మాటలతో సదస్సు ప్రారంభానికి ముందే సందడి చేస్తూవస్తారు. మన రాష్ట్రం నుండి డా. ద్వా.నా, శాస్త్రి, డా. మంగళగిరి ప్రమీలా దేవి, నందుల సుశీలాదేవి, డా. కడిమిళ్ల వరప్రసాద్, శ్రీకోట లక్ష్మీ నరసింహం (జంట అవధానులు) డా. అక్కిరాజు రమాపతిరావు, పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, శ్రీ వంశీ రామరాజు, డా. తెన్నేటి సుధ, శ్రీమతి డి. కామేశ్వరి, మద్రాసు నుండి సినీ రచయిత భువనచంద్ర, గోటేటి శ్రీరామారావు వంటి వారెందరో పాల్గొన్నారు.

**ఇటీవలి హ్యూస్టన్ సభ విశేషాలు**

తెలుగు సాంస్కృతిక సమితి అధ్యక్షురాలు శారద ఆకునూరి ఆహ్వానం పలుకగా, వంగూరి చిట్టేన్‌రాజు స్వాగతోపన్యాసం చేస్తూ హ్యూస్టన్ సదస్సు నేపథ్యం, లక్ష్యం గురించి వివరించగా, శ్రీ సాయి రాచకొండ నిర్వహణలో అమెరికాలో తెలుగు బోధిస్తున్న ఉపాధ్యాయులకు సత్కారం జరిపారు. డా.కడిమెళ్ల వరప్రసాద్, శ్రీ కోట లక్ష్మీ నరసింహం చదివిన ఆశీర్వచన పద్యాలు సభికుల్ని అలరించాయి. ప్రసిద్ధ రచయిత్రి డి. కామేశ్వరి ప్రారంభోపన్యాసం చేస్తూ మామూలు కథ–మంచి కథ–గొప్ప కథల మధ్యగల తేడాలను వివరించారు. ప్రస్తుతం ఇజాల కథలు తప్ప మనసులో నిలిచే కథలు రావడంలేదని, ఇప్పటికీ పూర్వపు కథల్నే పేర్కొనాల్సి వస్తోందని ఆమె అన్నారు.

పద్మశ్రీ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ భాషగురించి పలికిన మాటలు హర్షధ్వానాలుతో ఒడల పులకింపు చేసాయి. ఆచార్య వెల్చేరు నారాయణరావు కీలకోపన్యాసం ఆలోచనాత్మకమైన అంశాలను ప్రస్తావించారు. తెలుగు గొప్పదని, తెలుగువారు కాని, లేని సభలలో చెప్పగలుగుతున్నామా? తెలుగు సాహిత్యం పుస్తకాలలోకాదు నోట్లో బతకాలి? ప్రపంచానికి తెలుగు తీసుకెళ్లడానికి మనం ఏం చేస్తున్నామంటూ ప్రశ్నల్ని సంధించారు. బ్రిటన్ నుండి వచ్చిన రామకృష్ణ మాదిన, మూర్తి జొన్నల గడ్డ (ఇద్దరూ డాక్టర్లే) తమ ఉపన్యాసాలతో, కవితలతో, హాస్యం, చమత్కారం రంగరించి సంతోషంతో ముంచెత్తారు. మధ్యప్రాచ్యం – యెమెన్ నుండి వచ్చిన రమణ దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇద్దరూ ఒకరు మాట్లాడితే మరొకరు పద్యాలు పాడారు. ప్రసిద్ధ రచయిత రమణ మాట్లాడుతూ యెమెన్‌లో తెలుగు సంఘాలు ఉన్నాయి కానీ, తెలుగులో మాట్లాడటానికి జంకుతారు. ఇంగ్లీషు, హిందీలలో మాట్లాడతారన్నారు. అది షరా మామూలే! కొత్తఏంవీ కాదు.

## నాకేలు అల్లాడదు తెలుగు సభల వంగూరి చిట్టేన్‌రాజు



పేరుకు మాత్రమే చిట్టేన్ రాజు. వంగి వంగి ఆయన ఏ పనీ చేయరు. చిట్టేన్‌రాజు పేరుకు సార్థకనాముడు కాదు. తెలుగు సాహితీ కార్యక్రమాలు తక్క ఆయనే కార్యక్రమాలు చేయరు. నాటకాలంటే ఆయనకు మరీ ప్రాణం. కాకినాడవాడు కాబట్టి ఆయనకది సహజం. కోటయ్య కాజాలో తీపి లూరునట్టు ఆయన నాటకాల్లో హాస్యరసం ఊరుతూనే ఉంటుంది. ఎంతటి 'కమ్మ'దనం వారైనా వంగూరివారెవరికీ లొంగరు. ఆయన మంచి నేత్రావధాని. నిలువుగా వ్యాపించిన భారతదేశం కన్నా, అడ్డంగా వ్యాపించిన అమెరికా ఖండంలో కొత్త కొత్త తెలుగు రచయితల్ని వెలికితీయడంలో అద్వితీయ ప్రతిభాశాలి. నియోగి రాజసం ఉన్నప్పటికినీ, 'యోగిపొంగులే తక్క భోగి పొంగులు కనిపించవు, స్వయం రాజా, స్వయం మంత్రీ కాబట్టి వర్గ కుల రాజకీయాలు వంగూరి ఫౌండేషన్‌లో పనిచేయవు. కళాసాహితీ రంగాలను సువర్ణంతో తూచే త్రాసులోని సిబ్బెల సమతూకశైలి (స్టయిలనీ కూడా అందాం)లో పరిరక్షిస్తున్న వంగూరి చిట్టేన్‌రాజు పశ్చిమదేశాల బ్రౌనుదొరయని ప్రస్తుతిస్తూ, ఆ చంద్రతారార్క ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధిరస్తు! అని దీవిద్దాం!

అమెరికాలో జరిగిన వంగూరివారి సాహితీ సదస్సులను పరిశీలిస్తే వారి నుండి మనం నేర్చుకోవాలిసిన విషయం ఎంతో వుందనిపిస్తుంది. ఉపన్యాసకుడు 15–20 నిముషాల కంటే ఎక్కువ మాట్లాడకూడదు. పరస్పర డబ్బాలు కూడవు. వచ్చినవారు తమలో తాము మాట్లాడుకోవడం, సెల్‌ఫోన్‌లో మాట్లాడటం వీలుకాదు. వచ్చినవారందరూ చివరిదాకా కూర్చోవాలి.

ఒక చమత్కారం వున్నా, కొత్త అంశం వున్నా చప్పట్లతో అభినందిస్తారు. వంగూరివారి తెలుగు సభలో క్రమశిక్షణ కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. గతంలో ఎంవి శాస్త్రి (ఆంధ్రభూమి), గోటేటి శ్రీరామారావు 'ప్రముఖాంధ్ర' న్యూజెర్సీ సభల్లో పాల్గొని ఈ సభల రుచిని చూశారు. ●


*If you want Comfortable Stay - Stay at*

badam group

**BADAM BALAKRISHNA HOTEL**

6-1-1081, Lakdi-ka-pool, Hyderabad - 500 004.
Grams : HOTELKRISH
Phone : 23231652, 23231653, 23231654, 66784151, 66784153
Fax : 040 66663114



# తెలుగేతరులతో తెలుగును కీర్తింపచేసిన సంగీత సుశ్రావ్య సుయోధనుడు త్యాగయ్య!

'దొరకునా ఇటువంటి సేవా' అని కీర్తించిన వాగ్గేయకారుడు త్యాగయ్య. రాముణ్ణి భావించి అన్నాడా? రాముని తల్లి కౌసల్యమ్మ తెలుగమ్మ యని అన్నాడా? ఏ భావంతో అన్నప్పటికినీ తెలుగుభాషకు చిరంజీవత్వం కల్పించాడు. 'రామ' నామమతి మధు రం అన్నట్టు తెలుగు భాష మధురాతి మధురమని ఋజూపరిచిన నాదబ్రహ్మ.

ప. రాయి కూడ కరగు రీతి
పాడినట్టి త్యాగయ్యా
రామభక్తి రాజ్యంలో
రాజువు నీవయ్య :రాయి:

చ. తేనెలొలుకు తెలుగులోన
కృతులెన్నో కూర్చినావు
తెలుగు తల్లి సిగలో సుమ
హారమై వెలసినావు :రాయి:

చ. తమిళనాట వసియించినా
తెలుగులోన పాడినావు!
తెలుగు భాష వెలుగులను
దశ దిశలను నింపినావు :రాయి:

చ. ఆంధ్రేతరులెందరికో
స్ఫూర్తినిచ్చి నిలిచినావు
తెలుగుపైన మమకారము
వారికి కలిగించినావు :రాయి:

చ. అజంత మైన తెలుగు
నీదు కృతులలోన ఒదిగి
అనంత ఆనందమిచ్చు
నాద ఝరిగ సాగిపోయే :రాయి:

చ. సంగీతము నీ దేహము
తెలుగు బాస నీదు శ్వాస
నీవు పాడినట్టి కృతులు
నిత్య నూతనములు :రాయి:

చ. ఎందరో మహానుభావు
లందరికీ వందనములు
అను నీ పలుకులు నేడు
సభలలోన తొలిమాటలు :రాయి:



చ. కర్ణాట సంగీతముకు
మాతృభాషగా తెలుగును
తీర్చిదిద్ది నట్టి ఘనత
పొందినట్టి మహనీయ :రాయి:

చ. తెలుగుభాష ఈ భువిపై
విరాజిల్లునంత వరకు
చిరంజీవివై త్యాగయ్యా
చిరకాలముండుమయ్యా :రాయి:

– ఆకొండి శ్రీనివాస రాజారావు

# తెలుగు జానపదం తమిళనాట జీవించి ఉంది!

భూములన్నీ ఎండిపాయ
బాపనమ్మ యాగిటాయ
ఇంకన్న రారాద వానదేముడా
చెరువులన్నీ ఎండిపాయ
చేపలన్నీ చచ్చిపాయ
ఇంకన్న రారాద వానదేముడా
వంకాయ చెట్టోడు వంగొంగి
చూస్తాడు
బెండకాయ చెట్టోడు
బెంగటిల్లిపోయాడు
జగ్గిచ్చి కొట్టరా వానదేముడా
జలం పొంగింపచేయి జలదేవుడా!



జై తాద్ధిమిత కోలాటం

పాట అనంతంగా సాగుతూనే ఉంది. పాటతోపాటు పలకల దరువూ.. దరువుకు అనుగుణంగా అడుగులు.. పాటల బృందంలో పదిమంది. ఒకరినెత్తిన తాంబాళం తట్ట. తట్టలో దేవుడి బొమ్మ. బొమ్మ కనిపించనంతగా పూలు. వేసవి పడగాలులు వీస్తున్న రాత్రి. పల్లెలో ప్రతి గడపముందూ ఆ బృందం ఆగుతోంది, ఆడుతోంది, ఆగి పాటలు పాడుతోంది. ఇంట్లోంచి బియ్యమో, పప్పో, చింతపండో చేటలో తెచ్చి పోస్తున్నారు.

వానదేవుడిని ఆహ్వానిస్తూ అర్ధరాత్రి దాకా ఈ పాటలు సాగుతుంటాయి. పది పాటల రాత్రుళ్లు పూర్తయ్యాక ఊరంతా ఒకచోట చేరుతుంది. సేకరించిన దినుసులతో వంటలు చేసుకుంటారు. అంతా కలిసి భోజనాలు చేస్తారు. కడుపునిండా తిని, దురదగండాకు రెమ్మలు విరుచుకుని ఒకరినొకరు, తరుముకుంటూ కొట్టుకుంటారు. వొళ్లంతా దురద. అదో ఆట. ఈ ఆటపాటా సాగుతున్నది తెలుగునేల మీద కాదు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల కావాల! తమిళనాడు పల్లెల్లో. వానచినుకు రాలని కరువుకాలంలో కృష్ణగిరి జిల్లా హోసూరు, డెంకణీకోట ప్రాంతాల పల్లెల్లో ఈ వానరాయుడు పాటలు వినిపిస్తాయి.

ఇంకా అనేక తెలుగు జానపద కళలు తమిళనాడు, కర్నాటక, కేరళ, పాండిచ్చేరి, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సాల్లో సజీవంగా ఉన్నాయి. ప్రజల ఆచార సంప్రదాయాలల్లో ఒదిగిపోయి బతికిపోయాయి. వేయి ఛానెళ్లు చాచి యుండే టీవీలు నగరాలను మింగేసి, పట్టణాలను ముట్టడించి, పల్లెల్లోకి విస్తరించిన కాలంలోను తెలుగు జానపద కళలు ఆంధ్రాకు ఆవలే ఆరోగ్యవంత జీవితం గడుపుతున్నాయి. తెలుగునేల మీద అంతరించి పోతున్న జాబితాలో చేరిపోయిన అనేక కళారూపాలు అక్కడి పల్లె ప్రజలను నేటికీ అలరిస్తున్నాయి. వినోదాన్ని విజ్ఞానాన్నీ పంచుతూనే ఉన్నాయి.



తెలుగు భాషా ఉద్యమ పరిశోధకుడు స.వెం. రమేష్ తమిళ, కర్నాటక పల్లెల్లో విస్తృతంగా తిరుగుతూ వీటిని గుర్తించారు. ఒక్క హోసూరు ప్రాంతంలోనే 50 తెలుగు జానపద కళారూపాలు సజీవంగా ఉన్నట్లు సమాచారం సేకరించారు.

## వీరభద్ర ప్రవచనం

*వీర శైవ సంప్రదాయం. జంగమకులానికి చెందిన కళాకారులు వీరు. వీరి తల్లి భాష కన్నడం. వీరభద్రుని కథను గానం చేస్తారు. దక్షయజ్ఞం, గిరిజాకల్యాణం ఘట్టాలను పాడుతూ ఆడుతారు. యక్షగానంను పోలినట్టుంటుంది. ఈ బృందంలో 5 నుంచి 9 మంది కళాకారులు ఉంటారు. ఇద్దరు వీరభద్రులుగా వేషం వేస్తారు. వీరిని వీరకాశి అంటారు. కత్తులు తిప్పుతూ పాట రూపంలో కథ చెబుతారు. డమరుకం, సమ్మేళం, కాళి, నాదస్వరం వాయిద్యాలు వీరికి సహకరిస్తాయి. శివరాత్రి, దసరా ఉత్సవాల్లో, వీరశైవుల ఉత్సవాల్లో, వీరశైవుల పెళ్లిళ్లలో వీరభద్ర ఖడ్గ ప్రవచనాన్ని ప్రదర్శిస్తారు. ఇదో పూర్వ అపూర్వ జానపదం, జానపదాల్లో జీవిస్తూందేది.*

